# పాలేరు కాల్వకు సాగునీరు విడుదల

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాలేరు పాత కాల్వ ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో పాలేరు పాత కాల్వ పరిధిలోని గ్రామాల రైతులకు సాగునీరు అందుబాటులోకి రానుంది. దీంతో వేలాది ఎకరాల్లోని పంటలకు నీరందే అవకాశం ఉండటంతో రైతులకు ఊరట కలగనుంది. సాగునీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 6 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 8




# అక్షరానికి ఆసరా.... వెయ్యిమంది విద్యార్థులకు చేయూతగా మన మధుబాబు.. డాక్టర్ మట్టా

- వెయ్యి మంది విద్యార్థులకు బ్యాగుల పంపిణీ
- పలు పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బల్లల పంపిణీ
- లక్షల రూపాయలతో విద్యార్థులకు సదుపాయం

**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజాజ్యోతి)** అక్షరానికి ఆసరాగా 1000 మంది విద్యార్థులకు చేయూతగా మన మధుబాబు ఉన్నాడని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ అన్నారు.మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకట రామిరెడ్డి(చిట్టి నాయన) రాజకుమారిల తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు)ఆధ్వర్యంలో శ్రీ దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, రామానగరం,రామ గోవిందపురం,పాకలగూడెం, ప్రకాష్ నగర్,రుద్రాక్ష పల్లి, కిష్టాపురం, బేతుపల్లి, తాళ్లమడ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులు సుమారు 1000 మందికి ఉచితంగా బ్యాగులను,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా చేతుల మీదుగా శనివారం బ్యాగులు, ఆయా పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బల్లలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సుమారు 50 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు మధుబాబు ఎంతగానో ఉపయోగపడుతున్నాడని, సమాజంలో ఒక మనిషి ఉన్నాడంటే కొంతమేరకైనా ఉపయోగపడాలని,అలాంటి సమాజంలో అందరూ మెచ్చే ఆదర్శవంతుడు గంగారానికి శ్రీమంతుడిలా ఉన్నాడని, వేల మంది విద్యార్థులకు చిన్ననాటి నుండి

మిగతా 2 లో...

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు



- రౌడీషీటర్లపై నిరంతరం నిఘా
- వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను

మిగతా 2 లో...

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, డా. డి. రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీల్లో భాగంగా శనివారం క్యూర్ మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్లు, డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ అర్హత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ **బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ:** ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనల ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, పారవేయాలని,

మిగతా 2 లో...

# అక్రమముగా రవాణా చేస్తున్న బిల్లుడు,దుంగలు

- వాహనం అదుపు తప్పి బోల్తా
- వాహనాన్ని సీజ్ చేసి, దుంగలను స్వాధీనం




**రఘునాథపాలెం : ప్రజాజ్యోతి** రఘునాథపాలెం మండలం: జిల్లాలో అక్రమ కలప రవాణా అటవీశాఖ అధికారులు అడ్డుకట్టు వేసేందుకు ఇల్లందు నుంచి ఆంధ్ర వెళ్లుచున్న వాహనం రఘునాథపాలెం వద్ద రాత్రి సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఫారెస్ట్ అధికారులకు అనుమానస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించగా తప్పించుకొనే క్రమంలో వేగముగా వెలుతు రఘునాథపాలెం గ్రామము వద్ద వేగంతో వచ్చిన బొలెరో అదుపుతప్పి కల్వర్ట్ ను ఢీకొని లోయలో పడిపోయింది. అట్టి వాహనంను, దానిలోని బిల్లుడు 18 దుంగలను ఫారెస్ట్ డిఆర్ఓ సాల్మన్ రాజు నైట్ డ్యూటీ పార్టీ స్వాదీనం చేసుకొని ఆఫీస్ కు తరలించి కేసు నమోదు చేసి పట్టుకున్న కలప విలువ 50,000 వేలు వరకు

మిగతా 2 లో...

## అక్రమముగా రవాణా చేస్తున్న బిల్లుడు,దుంగలు



(మొదటి పేజీ తరువాయి...)

ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సల్మాన్ రాజ్ మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న నిందితులపై అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అడవులను నరికినా, అక్రమంగా కలప రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా అటవీ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పదంగా చెక్క దుంగల రవాణా కనిపించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గా. ఉపేంద్రయ్య, అఫ్జాల్, ఫోన్. శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు ఎల్ . రాంబాబు, ఏ. వెంకటరమణ, మానుసింగ్, భీము, కిరణ్, సైదా లు పాల్గొన్నారు.

## అక్షరానికి ఆసరా.... వెయ్యిమంది విద్యార్థులకు చేయూతగా మన మధు బాబు.. డాక్టర్ మట్టా





(మొదటి పేజీ తరువాయి...)

పుస్తకాలు పెన్నులు, నోటు పుస్తకాలు ,బ్యాగులు, అందించి తనదైన శైలిలో విద్యార్థులకు చేయూతగా ఉంటున్నాడని, అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి ఎవరు చేయలేనంత కృషి చేసి, గంగారానికి అండగా నేనున్నానని, ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఘనత దాసరి వాళ్ళకే దక్కిందని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఈలాంటి వ్యక్తులు ఆణిముత్యం లాంటి వాళ్ళని, వారిని గంగారం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని,అభివృద్ధి చెందాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,ఆయన చేసే సేవలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు ప్రణాళిక ప్రకారం చదువుకొని ,జీవితంలో స్థిరపడాలని విద్యార్థులకు హితబోధ చేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిరియాల జయరాజును ఘనంగా సత్కరించి, అభినందించారు. పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉంది, ఎంతోమందిని తీర్చిదిద్దిని ఘనత ఉపాధ్యాయులదేనని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సర్పంచ్ కాకర్ల రేవతి, ఒంటెద్దు వెంకటమ్మ, ఉప సర్పంచ్ బెజవాడ రాధా,కోలగట్ల చెన్న కేశవరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కావేటి అప్పారావు, బెజవాడ శ్రీనివాస రావు, బండారు మారేశ్వర రావు ,కరాటే రమేష్, యామాల ముత్యాలరావు, కాకర్ల మాణిక్యాలరావు, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి జవహర్లాల్ ,చిన్ని, వెంకటేశ్వరరావు,కాలసాని నాగేశ్వరరావు,రాచమల్ల నాగేంద్రరావు, బండారి జగదీష్, కొవ్వారపు కన్నయ్య, ఎస్కే సుభాని ,కోవారపు గిరిబాబు ,చల్లారి సత్య నారాయణ ,కొండపల్లి మహేష్ ,బెజవాడ మనోజ్, మొగిలిచర్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో కొండచిలువ కలకలం

- **స్నేక్ క్యాచర్ సూర్య సహకారంతో పట్టివేత...**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఇందిరమ్మ కాలనీలో శనివారం రాత్రి కొండచిలువ సంచారం కలకలం రేపింది. కాలనీలోని రోడ్డు నెంబర్ 5 లో కొందరు మహిళలు అటువైపుగా వెళ్తున్న సమయంలో వారి కంటపడింది. దీంతో ఒక్కసారిగా కాలనీవాసుల్లో భయాందోళనలు రేకెత్తాయి. సుమారు 15 అడుగుల పొడవు గల భారీ కొండచిలువ కాలనీలోకి ప్రవేశించిన సంగతి తెలుసుకున్న కాలనీ వలసలు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన కాలనీ యువకులు మేకల ఉదయ్, కార్తీక్, ప్రవీణ్ తదితరులు ఈ సమాచారాన్ని స్నేక్ క్యాచర్ సూర్యకు అందజేయడం జరిగింది. తన సహాయకుడు మద్దుతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్న సూర్య దాదాపు 30 నిమిషాల పాటు ఖాళీ స్థలంలో ఉన్న చెత్తలో దూరిన కొండచిలువను తనదైన శైలిలో పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన కొండచిలువను అడవి ప్రాంతంలో వదిలివేయటం జరుగుతుందని సూర్య తెలిపారు. ఇది ఇలా ఉండగా సరిగ్గా ఇదే సమయంలో శుక్రవారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీలో సైతం కొండచిలువ సంచారం వెలుగులోకి వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాలలో దట్టంగా చెట్లు ఉండడంతో భారీ పాములకు అడ్డగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారం రోజుల వైద్యులు అని ప్రమాదకరంగా మారిన కాలి స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించి, యజమానులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పాములు పట్టిన సూర్య బృందానికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహం.... పోలీస్టేషన్ లో కేసు నమోదు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి :** బాల్య వివాహం చేసుకున్నందుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో శనివారం బాల్య వివాహం జరుగుతున్న విషయం ను 1098 కు స్థానికులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు ఘటనా స్థలర్ కు చేరుకున్నారు. నేలకొండపల్లి కి చెందిన అబ్బాయి తో అప్పటికే వివాహం జరిగింది. బాలిక కు (17) సంవత్సరాలు ఉండటంతో పత్రాలను పరిశీలించారు. బాలిక కు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలిక కు 17 ఏళ్ల గా నిర్ధారణ కావటంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. మంగళవారం చైల్డ్ వేల్ఫేర్ కమిటి ముందు ఇరువురు హాజరు కావాలని అధికారులు "ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి, సీడబ్ల్యుసీ ప్రతినిధి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తేదితరులు పాల్గొన్నారు.

## మాటూరు పేట లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మండల పరిధిలోని మాటూరు పేట గ్రామ సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బేతంపూడి ముక్కంటికి రూ.22,000, దనిశెట్టి నాగలక్ష్మి కి రూ.15,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ పూర్ణమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని సర్పంచ్ పూర్ణమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి , సీనియర్ నాయకులు మాదల రామారావు, మాదల రాంబాబు ,పుప్పాల వెంకటేశ్వరరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, చిలువేరు శాంతయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటపల్లి శ్రీనివాసరావు , చీదీరాల నాగేశ్వరావు, దనిశెట్టి మురళి,పెద్దలు అన్నేం కోటేశ్వరావు,దాసు, పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి...)

సిద్ధం చేయాలని సూచించారు.విగ్రహాల ఊరేగింపులో డీజేలు,అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు,ఉత్సవ కమిటీలు,పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు.రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగలు,ఉత్సవాలు,ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

**.బోర్డుల ప్రదర్శన:** రోగుల సౌకర్యార్థం డాక్టర్ల సమయపాలన, చికిత్స రుసుము వివరాల చార్టులు అందరికీ కనిపించేలా తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని, **చట్ట నిబంధనలు:** ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఇష్టబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను నూటికి నూరు శాతం పాటించి, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని,ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ ఓ ఎస్ సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజేంద్ర, క్యూర్ హాస్పిటల్ ప్రతినిధులు డా.రామకృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు కాంగ్రెస్ అభివృద్ధి కనిపించదా



**కల్లూరు, సెప్టెంబర్ 05 : ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు కనిపించడం లేదా అని కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు యార్క రెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లు ఉచిత విద్యుత్ సన్న ధాన్యానికి బోనస్ నిరుపేదలకు సన్న బియ్యం కొత్త రేషన్ కార్డుల పంపిణీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు రూ.96 కోట్లతో వినోబానగర్ నుంచి ఏన్కూరు వద్ద సాగర కాలవలకు గోదావరి జలాలను మళ్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనినన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహారం అందిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలపై కూడా సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామపంచాయతీలను అప్పుల ఊబిలోకి నెట్టిన గత పాలనను మరిచి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. గత 3650 రోజుల పాలనకు కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# మండల విద్యాశాఖ ఆధ్వర్యంలోఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు





**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలత సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, విద్యార్థిని ఒక పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు.విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పించే వసతులను వినియోగించుకోవాలన్నారు. వివిధ అంశాలలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎంఈవో వీరస్వామిని ఘనంగా సన్మానించారు.ఎఫ్ఎల్ఎన్ లో ప్రతిభ చూపిన ఎంపీపీస్ తురకగూడెం, ముత్యాలగూడెం, లింగరాం తండా, జుజ్జులరావుపేట పాఠశాలలకు, ఎఫ్ ఆర్ ఎస్ లో నాయకన్ గూడెం, లింగరాం తండా ,ఈశ్వర మాదారం ,వెంకట్రాంపురం హెచ్ సి, ఎంపీపీ ఎస్ ఉడతల గూడెం పాఠశాలకు మెమెంటోలు అందజేశారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదులో ప్రతిభ చూపిన 16 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీళ్ల చెర్వు ఉన్నతపాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, .యూనియన్ బాధ్యులు ఎం నర్సయ్య, ఆంజనేయులు, యాకయ్య మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎ ంఆ ర్సీ సిబ్బంది మ ధు,తులసి, సీఆర్పీలు పాల్గొన్నారు.

## కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు




**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కూసుమంచి ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలత సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడారు .విద్యార్థులు మారుతు న్నకాలానికి అనుగుణంగా క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలనిసూచించారు.చదువుకున్న పాఠశాలకు, తల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా శాలువలతో సన్మానించారు.జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎంఈవో,హెచ్ఎం వీరస్వామి, ఉపాధ్యాయురాలు సరస్వతిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సన్మానించారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు అనుగోజు కోటయ్య మృతి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి :** మండలంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు అనుగోజు కోటయ్య శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు శనివారం ఉదయం గ్రామ శాఖ నాయకులతో కలిసి కోటయ్య భౌతికకాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోటయ్య భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కోటయ్య మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన సీపీఐ బలోపేతానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు భద్రజీ వెంకటేశ్వరరావు, బాలెబోయిన వేంకన్న, కార్యవర్గ సభ్యులు బాలిన నారాయణ, చిలేవేరు రేణుబాబు, పొలంపల్లి నారాయణ తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభం

- **హామీలు నెరవేర్చకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది**




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఉద్ఘాటన కార్యక్రమం తో శనివారం ఖమ్మం నగరంలోని స్థంబాద్రి ఫంక్షన్ హాల్లో ప్రారంభం అయ్యింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా సహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు డా.రావుల కృష్ణ రాంబాబు,తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి విష్ణువర్ధన్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సమావేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు రోజుల కార్యాశాలలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు అని అన్నారు ఈ రాష్ట్రం లో శాంతి భద్రతలు లోపించాయని ఈ ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆడబిడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున హత్య చేసి హత్యాచారం చేసినప్పటికీ ప్రభుత్వం నియమించిన షి టీమ్స్ షో టీమ్స్ గా మారిన తరుణంలో ఈ ఖమ్మం ప్రాంతానికి చెందిన ముగ్గురు మంత్రులు ఉన్న కనీసం స్పందించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంత మంత్రులు ఉన్నారన్నారు.రాష్ట్రంలో రైతులకు యూరియా బస్తాలతో మొదలెడితే భూముల రిజిస్ట్రేషన్ కోసం భూభారతి వరకు ప్రతీది తప్పుల తడకే అని,విద్యారంగ సమస్యల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని విద్యార్థులకు రావాల్సిన 11,000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా,రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా నిలిపిన ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటూ,పాలిటెక్నిక్ విద్యార్థులను గ్రాడ్యుయేట్ విద్యకు దూరం చేసే జీవో నంబర్ 97 ని తెచ్చి తన స్వలభానికై శక్తి స్కీంలో కలిపేయడం,భూములు కాజేసి కుట్రలో భాగంగ జి .ఓ నంబర్ 22ఎ ద్వారా 11 వేల ఎకరాలు భూములను నిషేధిత జాబితాలో ఉంచారు దాని వెనక కొందరు మంత్రుల బిజినెస్ కోసం చేస్తున్న పని అని అన్నారు. ఇలా రాష్ట్రంలో అడుగడుగున పేరుకుపోయిన నిస్సహాయతపై పోరాటం చేసేందుకు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఈ రెండు రోజుల్లో ప్రణాళికలు రచించబోతున్నామని అన్నారు.తొలిదశ ,మలిదశ ఉద్యమాలకు ఉగ్గుపాలు పోసి ఉద్యమాన్ని ముందుకు తెచ్చిన ఈ నెలనుండే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు వ్యహ రచన జరగబోతుంది అని అన్నారు.ఈ కార్యశాలలో రాష్ట్ర నలుమూలల నుండి 300 మంది కార్యకర్తలు పాల్గొననున్నారు అని అన్నారు ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## సెమీకోర్ ల్యాబ్స్‌కు ఆరుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక సెమీకోర్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరచి ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు భారతదేశంలో రెండు కేంద్రాలలో సేవలందిస్తున్న సెమీకోర్ ల్యాబ్స్‌లో తమ విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.క్వాల్‌కామ్, ఒన్‌ప్లస్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీకండక్టర్, సర్క్యూట్ డిజైన్ వంటి ఆధునిక టెక్నాలజీలతో పాటు సాఫ్ట్‌వేర్ సేవలను అందించే సంస్థలో తమ విద్యార్థులు ఎంబెడెడ్ ఇంజనీర్, ఎడ్జ్ ఎ.ఐ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సాధించటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల నుండి 4.5 లక్షల వరకు వార్షిక వేతనంగా అందుతుందని తెలిపారు. శిక్షణా కాలం అనంతరం విద్యార్థుల ప్రతిభను అనుసరించి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం,ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు,సమస్య పరిష్కార సామర్థ్యం,కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులను సంస్థ ఎంపిక చేసిందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్, ప్లేస్‌మెంట్ శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్‌కుమార్ తెలిపారు.253 మంది విద్యార్థులు పాల్గొనగా ఆన్‌లైన్ అసెస్మెంట్ , టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ద్వారా చివరకు ఆరుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెమీకోర్ ల్యాబ్స్ సీనియర్ హెచ్.ఆర్. పి. నరేంద్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యన్. సవిత, డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ,విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని చాటుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠ్యాంశ బోధించి ఆకట్టుకున్న విద్యార్థులు సోహిత్, ఆసియా ఫిర్దోస్, హర్షితలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు,పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలకే ప్రాధాన్యమివ్వాలి

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగుల విగ్రహాలతో ముప్పు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి < వినాయక చవితి ఉత్సవాల వేళ పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనే నినాదం బలంగా వినిపిస్తోంది. రసాయనిక రంగులు,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ , వివిధ రకాల ప్రాణాంతక మెటీరియల్స్‌తో తయారుచేసే వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందంటూ పర్యావరణ వేత్తలు, పలువురు ప్రముఖులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రసాయనాల వల్ల కలిగే ఆరోగ్య నష్టాలు రసాయన రంగుల ముప్పు: విగ్రహాలకు వాడే రంగుల్లో సీసం , కాడ్మియం,క్రోమియం, మెర్క్యురీ వంటి ప్రమాదకర భార లోహాలు ఉంటాయి. ఇవి నీటిలో కలవడం వల్ల జలచరాలు నశించడమే కాక, ఆ నీటి ప్రభావంతో చర్మ వ్యాధులు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. నీటి కాలుష్యం, శ్వాసకోశ సమస్యలు: పిఓపి విగ్రహాలు నీటిలో త్వరగా కరగవు. నీరు కలుషితమై బోరు బావులు,సమీప జలాశయాల ద్వారా ప్రజల తాగునీటి వ్యవస్థలోకి ఈ రసాయనాలు చేరే ప్రమాదం ఉంది.దీనివల్ల కాలక్రమేణా తీవ్ర అనారోగ్యాలు, శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి.అధికారులు తక్షణమే దృష్టి సారించాలి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీ,విక్రయాలు,రసాయనిక రంగుల వినియోగంపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రముఖులు కోరుతున్నారు.నిబంధనలు ఉల్లంఘించే తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి వార్డు,గ్రామీణ ప్రాంతాల్లో మట్టి విగ్రహాల లభ్యతను పెంచేలా ప్రోత్సాహకాలు అందించాలి.చెరువులు,నదుల వద్ద నిమజ్జనం పర్యవేక్షణను పెంచి పర్యావరణ హిత నిమజ్జనాలను ప్రోత్సహించాలి.మట్టి వినాయకుడే శ్రేయస్కరం సాంప్రదాయబద్ధంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించడమే ఆచారానికి, ఆరోగ్యానికి,పర్యావరణానికి ఎంతో మంచిది. ప్రకృతిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత కాబట్టి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి ఉత్సవాలను జరుపుకోవాలని పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి): పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక పేద కుటుంబాలు ఇళ్ల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కలిసి నివసించాల్సిన పరిస్థితి ఉండటంతో కుటుంబ సభ్యులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హత ఉన్నప్పటికీ మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని పేద కుటుంబాలు రెండవ విడతపై ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబాన్ని గుర్తించి ఎలాంటి రాజకీయ జోక్యాలకు తావులేకుండా పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఆనందరావు విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టి అర్హులైన పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఆయన కోరారు.

# ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పార్టీ కార్యాలయం..

- మంచికంటి రాంకిషన్ రావు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం..
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు..
- కాచిరాజుగూడెంలో సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయ భవనం శంకుస్థాపన...





ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి: ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ నూతన కార్యాలయం అమరజీవి చల్లపల్లి సీతమ్మ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ శాఖా కార్యదర్శి పొన్నం భాస్కర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నూతన కార్యాలయం కేవలం ఒక భవనం మాత్రమే కాదని, ప్రజా సమస్యలపై పోరాటాలకు, పేదలు, కార్మికులు, రైతుల గొంతుకగా నిలిచే ఉద్యమ కేంద్రంగా ఉండాలని అన్నారు.పార్టీ కార్యాలయ భవనానికి స్థలం ఇచ్చిన అమరజీవి చల్లపల్లి సీతమ్మ పేరు కాచిరాజుగూడెం గ్రామం ఉన్నంత వరకు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.రోడ్డు పక్కన ఇంత విలువైన స్థలాన్ని పార్టీకి విరాళంగా దానం చేయడం నిజమైన కమ్యూనిస్టు యోధులకే సాధ్యం అని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మంచికంటి రాంకిషన్ రావు ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రజా సేవా మార్గంలో నడుస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయం నిర్మాణం ప్రతి కార్యకర్త, అభిమాని, ప్రజల సహకారంతోనే పూర్తి అవుతుందని తెలిపారు. భవన నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యం అందించి ఉద్యమ కేంద్రాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ,రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, సామాన్య ప్రజల హక్కుల కోసం సీపీఐ(ఎం) పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే.నర్సయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,ప్రజా నాట్య మండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, డివిజన్ కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు పొన్నం వెంకటరమణ, భూక్యా నాగేశ్వరరావు, పొన్నం మురళి, కారుమంచి గురవయ్య, అద్దంకి తిరుమలయ్య, అద్దంకి వేలాద్రి, ఏలూరి నాగేశ్వరావు,లెనిన్ శ్రీనివాస్, యడ్లపల్లి వెంకట్రామయ్య, పుచ్చకాయల. నాగేశ్వరరావు,షైక్ సైదులు, ఎం.వెంకటాయపాలెం సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్, కాచిరాజు గూడెం సర్పంచ్ మాలోత్ హరి,ఆరేకోడు గ్రామ సర్పంచ్ ఆరెంపుల రమాదేవి,సిపిఐ నాయకులు ఏలూరి భాస్కర్ రావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డకు గౌరవ డాక్టరేట్

- సామాజిక సేవ, యువజన అభివృద్ధిలో విశేష కృషికి బానోత్ వెంకటేష్‌కు అరుదైన గౌరవం




పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి కూసుమంచి మండలం సంధ్య తండాకు చెందిన గిరిజన బిడ్డ బానోత్ వెంకటేష్ అరుదైన ఘనత సాధించారు. సామాజిక సేవలు, యువజన అభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించిన ఆసియా వేదిక్ అంతర్జాతీయ సాంస్కృతిక మరియు పరిశోధన క్రీడా అకాడమీ గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది.సాధారణ గిరిజన కుటుంబం నుంచి ఎదిగి, సామాజిక సేవా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్‌కు ఈ పురస్కారం దక్కడం సంధ్య తండాతో పాటు కూసుమంచి మండలానికే గర్వకారణంగా నిలిచింది. యువతను ప్రోత్సహించడం,సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది.ఆగస్టు 30న జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో వెంకటేష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. అంతర్జాతీయ సదస్సులోనూ ఆయన పాల్గొని సామాజిక సేవ, యువజన అభివృద్ధి రంగాల్లో తన వంతు కృషి చేశారు.తండా నుంచి మొదలైన ప్రస్థానం. గౌరవ డాక్టరేట్ వరకు సాగడం పట్ల సంధ్య తండా ప్రజలు, కూసుమంచి మండలానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. గిరిజన యువతకు వెంకటేష్ సాధించిన ఈ ఘనత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మలేషియాలో నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు

- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా తెలంగాణకు చెందిన అర్హత కలిగిన నైపుణ్యం, అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులకు మలేషియాలో నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మలేషియాలో నిర్మాణ రంగంలో వివిధ ఉద్యోగ విభాగాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ రంగంలో హెవీ వర్క్, పైప్ వెల్డర్, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ వంటి ఉద్యోగ విభాగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హెవీ వర్క్ ఉద్యోగాలకు కష్టతరమైన,ప్రమాదకరమైన,క్లిష్టమైన పనులు చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు.పైప్ వెల్డర్ ఉద్యోగానికి ఆమోదించబడిన వెల్డింగ్ పద్ధతుల ద్వారా పైపులను వెల్డింగ్ చేయగల నైపుణ్యం ఉండాలని, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులకు రీబార్‌ను కట్ చేయడం, బెండ్ చేయడం, ఫిక్స్ చేయడం వంటి పనుల్లో నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ ఉద్యోగానికి తవ్వకం, ట్రెంచింగ్, భూమి పనులను నిర్వహించగల నైపుణ్యం ఉండాలని తెలిపారు.అభ్యర్థుల విద్యార్హత ఉద్యోగానికి అనుగుణంగా పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా ఐటీఐ ఉత్తీర్ణతగా ఉండాలని పేర్కొన్నారు. వయో పరిమితి 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఫ్రెషర్స్‌కు నెలకు సుమారు 1,700 మలేషియా రింగిట్‌లు,భారత కరెన్సీలో సుమారు రూ.40,298 వరకు జీతం లభిస్తుందని తెలిపారు. అనుభవం ఉన్న అభ్యర్థులకు నెలకు 1,800 నుంచి 2,000 మలేషియా రింగిట్‌లు, భారత కరెన్సీలో సుమారు రూ.42,668 నుంచి రూ.47,409 వరకు జీతం లభిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సూచించారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.giv.in ను సందర్శించాలని లేదా 08035524946 నంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మధిర ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని మర్లపాడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 2025-26 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థినులు మధిర మండల స్థాయిలో 573 మార్కులతో నరెడ్ల లక్ష్మి శిరీష రెడ్డి ప్రథమ స్థానం. వడ్డెర ఉమాదేవి 566 మార్కులతో ద్వితీయ స్థానం, 555 మార్కులతో తోటా లోహిత తృతీయ స్థానం, పోలారెడ్డి జీవితా రెడ్డి 553 మార్కులతో నాలుగవ స్థానంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచినారు.త్రిబుల్ ఐటీ బాసరలో ముగ్గురు విద్యార్థునులు అడ్మిషన్ పొందగా మరొక విద్యార్థిని సదిశ టాలెంట్ టెస్ట్ నందు రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు
సాధించి ఇంటర్మీడియట్ కళాశాలలో ఉచిత అడ్మిషన్ పొందినారు.ఇలా అనేకమంది విద్యార్థులు విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఎదుగుటలో కృషి చేసిన స్థానిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామస్తులచే శనివారం ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి కిషోర్ ట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు మా పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి ఉపాధ్యాయులు తమ పాఠశాల లో పనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని ప్రశంసించారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ వేమిరెడ్డి పెదనాగిరెడ్డి , మాట్లాడుతూ ఉత్తమ గురువుల శిక్షణలో అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరాలని తల్లిదండ్రులకు ,గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విశ్రాంత ఉపాధ్యాయులు శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి, అనేది మచ్చలేని వృత్తి నీతివంతమైన వృత్తిలో కొనసాగటం ఎంతో సంతోకరమైన దిగా భావించారు ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దటంలో గురువుల స్థానం గొప్పదని విద్యార్థులు వారి ఆదర్శాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమత్స. భీమరాజు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి చెప్తూ విద్యార్థులు, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని , ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని ఉత్తమ గురువు శిక్షణలో మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని, తన కాళ్ళ మీద తను నిలబడే విధంగా మారాలని తనకు ఈ సమాజానికి దేశానికి గొప్ప పౌరుడుగా ఆదర్శవంతమైన వ్యక్తిగా తయారు కావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మర్లపాడు గ్రామ సర్పంచి వేల్పుల వెంకట రావమ్మ, సైదెల్లిపురం సర్పంచ్ ధనలక్ష్మి , మర్లపాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచి సూరం శెట్టి రాము, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, నెల్లూరు నాగమణి, కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి కిషోర్, మర్లపాడు మాజీ సర్పంచ్ వేమిరెడ్డి పెదనాగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు శీలం వెంకటరెడ్డి, రామిశెట్టి సత్యనారాయణ, వార్డ్ నెంబర్ మెంబర్ రామిశెట్టి రాంబాబు, రమేష్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ వేలం

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రోడ్ రోలర్ తో తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ ని ఆగస్టు 7 న పోలీస్ హెడ్ క్వాటర్స్ లో గల పోలీస్ శిక్షణ కేంద్రంలో పాత ఇనుప దుకాణదారులకు వేలం పాట నిర్వహించి అప్పగించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లలో నిబంధనలు విరుద్ధంగా బుల్లెట్ వాహనాలకు అమర్చి నడుపుతున్న సుమారు 385 బుల్లెట్ సైలెన్సర్లను సీజ్ చేసి తొలగించడం జరిగిందని,నిబంధనలు ప్రకారం సోమవారం రోజున ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రం నందు రోడ్ రోలర్ తో తొక్కించి, అనంతరం సైలెన్సర్స్ ని వేలం పాట నిర్వహించి పాత ఇనుప దుకాణదారులకు అప్పగించడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన వ్యాపారులు వేలం పాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

# ఆయిల్‌పామ్ రైతులకు నీటి కుంటలు, యాంత్రీకరణ పరికరాలపై రాయితీ

- 2026–27 వార్షిక ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు నీటి కుంటలు,
- యాంత్రీకరణ పరికరాల ఏర్పాటుకు రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి. మధుసూదన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆయిల్‌పామ్ రైతులకు నీటి కుంటలు, కట్టర్,వైర్‌మెష్,మోటరైజ్డ్ చిసెల్,పోర్టబుల్ లాడర్,పోల్స్, చాఫ్ కట్టర్,ష్రెడర్ లకు రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కట్టర్ (గెలలు కోసే పరికరం) : 50 అడుగులు పొడవు సాగే టెలిస్కోపిక్ హార్వెస్టింగ్ పోల్ ను రైతులు నేరుగా కొనుగోలు చేసి బిల్లులు సంబంధిత ఉద్యాన అధికారి కి సమరిపించినట్లైతే ఒక పరికరానికి రూ.2500 లేదా మొత్తం బిల్లులో 50% రాయితీ ఇవ్వబడును. వైర్‌మెష్:కొత్తగా నాటబోయే ఆయిల్ పామ్ మొక్కలకు 22 గేజ్ జి.ఐ. వైరు తో చేసిన జాలి ని కనుక తొడిగినట్లైతే పందికొక్కులు, ఎలుకలు, ముళ్ళ పందులు, అడివి పందులు వాటి నుండి రక్షణ పొందడానికి వైర్ మేష్ జాలి ని ఉపయోగిస్తారు.రైతులు నేరుగా కొనుగోలు చేసి బిల్లులు సంబంధిత ఉద్యాన అధికారి కి సమర్పించినట్లైతే ఒక ఎకరానికి రూ.20,000 రాయితీ ఇవ్వబడును.మోటరైజ్డ్ చిసెల్ (గెలలు కోసే మోటారు యంత్రం): ఎత్తైన ఆయిల్ పామ్ తోటలలో గెలలు కోయడానికి మోటారు తో నడిచే యంత్రాలకు (20 అడుగులు, 15 అడుగులు), బిల్లులో 50% లేదా రూ.15,000 రాయితీ ఇవ్వబడును.
అల్లుమినియమ్ పోర్టబుల్ లాడర్ (నిచ్చెన) : ఎత్తైన ఆయిల్ పామ్ తోటలలో చెట్లు ఎక్కడానికి సాగే నిచ్చెన (21 అడుగులు & 30 అడుగులు), బిల్లులో 50% లేదా రూ.5,000 రాయితీ ఇవ్వబడును. చాఫ్ కట్టర్ (శ్రేడ్డర్): ఆయిల్ పామ్ మట్టలు, ఇతర వ్యర్ధాలను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించడానికి వాడే యంత్రం. బిల్లులో 50% లేదా రూ.50,000 రాయితీ ఇవ్వబడును.ఆయిల్‌పామ్ సాగులో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గించి,యాంత్రీకరణను ప్రోత్సహించడంతో పాటు పంట నిర్వహణను సులభతరం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అర్హత కలిగిన ఆయిల్‌పామ్ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయిల్‌పామ్ తోటల్లో నీటి లభ్యతను మెరుగుపరచేందుకు, వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటకు వినియోగించుకునే విధంగా నీటి కుంటల ఏర్పాటుకు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. నీటి కుంటల ద్వారా వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు,వేసవి కాలంలో ఆయిల్‌పామ్ తోటలకు నీటి అవసరాలను కొంత మేర తీర్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నీటి కుంట వెడల్పు అడుగు భాగం లో 14 x 14 మీ., మధ్య భాగంలో లోతు 20 x 20 మీ., పై భాగంలో 21 x 21 మీ.,ఉండి. లోతు 3.50 మీ.ఉండాలి ఈ కొలతలతో 8,94,000 లీటర్ల నీటిని నిల్వ చేసుకోవచ్చు. ఒక యూనిట్ కు రూ.90,000 రాయితీ ఇవ్వబడును. నీటి కుంటలు, యాంత్రీకరణ పరికరాల కోసం ఆసక్తి ఉన్న రైతులు తమ డివిజన్ ఉద్యాన అధికారి,ఉద్యాన విస్తరణ అధికారి లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించి, అవసరమైన దరఖాస్తు మరియు పత్రాలను సమర్పించాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి.మధుసూదన్ కోరారు.ఉద్యాన అధికారుల వివరాలు :కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల రైతులు పాలేరు ఉద్యాన అధికారి పి.అపర్ణ, ఫోన్ నెంబర్ 8977714104 ముదిగొండ,చింతకాని,బోనకల్మధిర,ఎర్రుపాలెం మండల రైతులు మధిర డివిజన్ ఉద్యాన అధికారి ఎ.విష్ణు, ఫోన్ నెంబర్ 8977714113,వైరా,కొణిజర్ల,కామేపల్లి,సింగరేణి, ఏన్కూర్ మండలం రైతులు వైరా డివిజన్ అధికారి ఎ.వేణు,ఫోన్ నెంబర్ 8977714105,ఖమ్మం అర్బన్,రఘునాథపాలెం తల్లాడ,కల్లూరు, పెనుబల్లి మండలం రైతులు ఉద్యాన అధికారి జి.నగేష్, ఫోన్ నెంబర్ 8977714103,సత్తుపల్లి,వేంసూర్ మండల రైతులు సత్తుపల్లి ఉద్యాన అధికారి కుమారి జి.శ్రావణి, ఫోన్ నెంబర్ 8977714114.

# రైతులకు పంటల నిర్వహణపై సూచనలు



**మధిర /ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మధిర, ఎర్రుపాలెం మండలాల్లో వివిధ ఉద్యాన పంటల సాగు పరిస్థితులను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి, ఖమ్మం శ్రీ ఎం.వి. మధుసూదన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మధిర ఉద్యాన అధికారి శ్రీ ఏ. విష్ణుతో కలిసి ఆయిల్‌పామ్ తోటలు, బొప్పాయి తోటలు, బంతి పూల సాగు, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపకం షెడ్లను పరిశీలించారు.మధిర మండలంలోని సిరిపురం, వంగవీడు, మాతూరు గ్రామాల్లో పర్యటించి ఆయిల్‌పామ్ తోటల అభివృద్ధి, మొక్కల పెరుగుదల, నీటి వసతి, ఎరువుల వినియోగం, తోటల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అలాగే బొప్పాయి తోటలు, బంతి పూల సాగును పరిశీలించి రైతులతో పంటల దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల, పెగళ్లపాడు, రాజులదేవరపాడు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లోని ఆయిల్‌పామ్, మల్బరీ తోటలను, పట్టు పురుగుల పెంపకం షెడ్లను పరిశీలించారు. మల్బరీ సాగులో నాణ్యమైన ఆకుల ఉత్పత్తి, పట్టు పురుగుల పెంపకంలో షెడ్ల పరిశుభ్రత, ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ, పురుగుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు సూచనలు చేశారు.ఆయిల్‌పామ్ తోటల్లో సకాలంలో నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, తోటల పరిశుభ్రత, తెగుళ్లు మరియు పురుగుల నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.బొప్పాయి, బంతి పూల సాగు చేస్తున్న రైతులు కూడా ఉద్యానశాఖ అధికారులు సూచించే ఆధునిక సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. పంటల్లో కనిపించే సమస్యలను వెంటనే సంబంధిత ఉద్యాన అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సాంకేతిక సలహాలు అందించారు. జిల్లాలో ఉద్యాన, ఆయిల్‌పామ్, పట్టు పరిశ్రమల అభివృద్ధికి రైతులకు శాఖాపరంగా అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనలో మధిర ఉద్యాన అధికారి శ్రీ ఏ. విష్ణు, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి

- ఉత్తమ ఉపాధ్యాయురాలిగా లింగాల సరస్వతి!

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో, తన కర్తవ్యాన్నే పరమావధిగా భావిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు లింగాల సరస్వతి ఖమ్మం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారి లక్ష్యాలను గుర్తించి వాటిని సాధించే దిశగా నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ సరస్వతి ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థులతో మమేకమై, క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పుతూ, అవసరమైన సందర్భాల్లో అదనపు సమయాన్ని సైతం కేటాయిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు.కూసుమంచి జడ్పీ ఉన్నత పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న లింగాల సరస్వతి, బోధనతో పాటు పాఠశాలలో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. స్కూల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్‌జీసీ ఇన్‌చార్జ్, ఈబీఎస్‌బీ ఇన్‌చార్జ్, కల్చరల్ ఇన్‌చార్జ్ వంటి అదనపు బాధ్యతలను నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు.వ ి ద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వారి భవిష్యత్తు లక్ష్యాలకు అనుగుణంగా మార్గనిర్దేశం చేయడం, విద్యతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో ఆమె చేస్తున్న కృషి ప్రశంసలు అందుకుంటోంది.

**కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం ...** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లింగాల సరస్వతి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం దక్కడంపై సరస్వతి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గౌరవం తన ఒక్కరి కృషికి మాత్రమే దక్కినది కాదని, తనకు సహకరించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రధానోపాధ్యాయుడు, తోటి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆమెకృతజ్ఞతలుతెలిపారు.విద్యార్థుల విజయమే తనకు నిజమైన పురస్కారమని, వారి భవిష్యత్తుకు మరింతగా తోడ్పడటమే తన లక్ష్యమని సరస్వతి పేర్కొన్నారు.





## ఎస్ జె కే యం కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఎస్ జె కే యం కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ అధ్యాపకులు కళాశాల యాజమాన్య సభ్యులైన మిరియాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, అలాంటి ఆశయాలకు మార్గం చూపే వాళ్ళే గురువులని అలాంటి గురువులను సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం విద్యార్థుల అదృష్టంగా భావించాలని, నేటి సమాజంలో జరుగుతున్న అనేక కారణాలను విశ్లేషించుకుంటూ భవిష్యత్తు కు గురువులు చెప్పే పాఠ్యాంశాలతో పాటు పలు సూచనలను అందుకొని జీవితంలో వెలుగులు నింపుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. కళాశాల యాజమాన్యం అధ్యాపకులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య, నాగిరెడ్డి రమేష్, ఐలూరి శ్రీనివాసరెడ్డి గద్దల శ్రీనివాసరావు, గద్దల సత్యనారాయణ, సురేష్ రవి, భూక్య గోపి, కోటేశ్వరరావు, ఎస్కే రెహమ, సుస్మిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడు లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల లో గురుపూజోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి ఆదర్శ గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు జి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఏర్పాటు చేసామనిఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరికీ అభినందనలు గురువులందరికీ మా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి యం డి జమీర్ వి.లక్ష్మారెడ్డి కె.సునీత విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటు మిస్ కాకుండా ఉండేందుకే హియరింగ్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** :అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శనివారం హియరింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడారు. ..ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హియరింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్క ఓటు మిస్ కాకుండా ఉండాలనే ఎన్నికల సంఘం ప్రత్యేక హియరింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతీ ఒక్కరూ హియరింగ్ లో పాల్గొని దృవపత్రాలు అందించాలని సూచించారు. హియరింగ్ లో ఓటర్లు అందించిన పత్రాల ఆధారంగా వచ్చే ఓటరు' జాబితా లో వారి పేర్లు వస్తాయన్నారు. అందుకే ఎవరూ కూడ నిర్లక్ష్యం చేయకుండా వారికి ఇచ్చిన సమయం కు హియరింగ్ కు హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళావతీ, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి, బీఎల్ లతో పాటు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా డి.శ్యామలరావు

- దెందుకూరు బడికే మకుటం...అంకితభావానికి పట్టాభిషేకం
- బోధనలో మాస్టర్ స్ట్రోక్... వంద అడ్మిషన్లతో పాఠశాల వైభవం
- బడి బాటలో నవ శకం... కార్పొరేట్‌ను దాటిన శ్యామలరావు శైలి



**మధిర ప్రజా జ్యోతి** అంకితభావం,నూతన బోధనా పద్ధతులు తోడైతే ప్రభుత్వ పాఠశాల రూపురేఖలే మారిపోతాయని నిరూపిస్తున్నారు మధిర మండలం దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాబోధనలో ఆయన చూపుతున్న ప్రత్యేక చొరవ, బడి పురోగతికి చేస్తున్న కృషికి గాను ఈ ఏడాది (2026) ఖమ్మం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించింది.

### 100 మందితో రికార్డు చేరికలు

ఒకప్పుడు సాధారణంగా ఉన్న ఈ బడిలో శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. కేవలం పుస్తక పాఠాలే కాకుండా ఆటలు,సృజనాత్మక అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచారు. ఆయన చేపట్టిన ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్ ఫలితంగా ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా 100 మంది నూతన విద్యార్థులు చేరడం జిల్లాలోనే ఒక రికార్డుగా నిలిచింది.

### ఆటపాటలతో బోధన

కష్టమైన పాఠాలను సైతం ఆటపాటల ద్వారా, విజువల్స్ చూపిస్తూ ఆసక్తికరంగా చెప్పడం ఆయన శైలి. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, వారిలోని భయాన్ని పోగొట్టి బడికి రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ బడి రూపురేఖలు మార్చేశారు.

### బాధ్యత మరింత పెరిగింది : శ్యామలరావు

ఉపాధ్యాయ దినోత్సవ వేళ విద్యాశాఖ ఈ అవార్డును ప్రకటించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు స్పందిస్తూ ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. గ్రామస్థుల సహకారం, తోటి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు.శ్యామలరావుకు అవార్డు దక్కడం పట్ల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయ బృందం,గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వెంకటాపురం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం ఎంపీపీఎస్ అండ్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలనుశనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెల్లంకి నాగరాజు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. రామారావు, ప్రీ ప్రైమరీ టీచర్ రవి సంతోషం, స్కావెంజర్ లక్ష్మి, ఆయా కవిత, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాత కోట లాలయ్య కి నివాళి

- ఘనంగా నివాళులర్పించిన బిఎస్పి రాష్ట్ర మాజీ కార్యదర్శి పల్లె పొంగు విజయకుమార్



**ముదిగొండ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి )**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పాతకోట లాలయ్య మరణ వార్త విని బహుజన సమాజ్ పార్టీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆయన మరణ వార్త విని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పల్లె పొంగు విజయ్ కుమార్ ఆవేదనకు గురయ్యారు. మరణానికి చింతిస్తూ ఆయన మరణం బహుజన ఉద్యమానికి తీరని లోటు అని అలాగే వారి కుటుంబానికి పకృతి మనోధైర్యని ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

## పేదవాడికి విద్య అందని ద్రాక్ష, కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయని ప్రభుత్వం

- ప్రచార ఆర్బాటాలు, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం,
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్,

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని ప్రచారాలు ఆర్భాటాలు తప్ప పేదవాడికి విద్య అందని ద్రాక్షలా మారిందని పాఠశాలలోని కనీస మౌలిక వసతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయటం లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని మాము నూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మండల పరిషత్ పాఠశాల స్థితిగతులు, నలుగురు ఉపాధ్యాయులు ఉండవలసిన పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు లేకుండా ఏ రీతిగా అందిస్తారని ప్రశ్నించారు.పాఠశాల శిథిలావస్థలో పడిపోయే పరిస్థితులలో ఉందని,విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు లేవని ఉపాధ్యాయులు బోధించే కనీస బ్లాక్ బోర్డు కూడా లేదని విద్యార్థులకు బోధనలో మార్పులు తెస్తానని చెబుతున్న ఈ ప్రభుత్వం పాఠశాలలో బ్లాక్ బోర్డు లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, పాఠశాలలో విద్యార్థులు త్రాగునీరు లేక కలుషితమైన మంచినీరు త్రాగుతున్నారని అనారోగ్యాల పాలవుతున్నారని డ్రింకింగ్ వాటర్ పరికరం చెడిపోతే బాగు చేయించే నాధుడు లేక పక్కన పడవేశారని మంచినీరు కోసం విద్యార్థులు పలు ఇబ్బందులు చెందుతున్నారని వాటర్ ట్యాపులు కూడా సరిగా పనిచేయటం లేదని విమర్శించారు. మరుగుదొడ్లు లేక ఆరుబయట మూత్ర విసర్జన చేస్తున్నారని పాఠశాల ఆవరణ మొత్తం పిచ్చి చెట్లు ముల్ల కంప చెట్లు తో నిండిపోయాయని అపరిశుభ్రంగా ఉందని పాములు తదితర క్రిమి కీటకాలకు నిలయంగా మారిందని అన్నారు. పాఠశాలలలో కనీస మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేయ లేని ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఏ రకంగా అందిస్తుందని ప్రశ్నించారు. విద్యలో పెను మార్పులు తెచ్చి విద్య అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకొని ఉందని బహిరంగ సభలలో డబ్బా వాయించుకోవడం కాదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం,ఉన్నత విద్య శాఖ అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ లాల సాహెబ్,కన్నెబోయిన శ్రీనివాసరావు,షేక్ కరీం, శీలం వెంకటేశ్వరరావు, రాణీ,షేక్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- మార్కుల కంటే సంస్కారం,సత్యం, నైతిక విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది
- ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను శాశ్వతంగా మార్చగలరు
- 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయులు పిల్లల జీవితాలను శాశ్వతంగా మార్చగలరని, మనం ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా మన గురువుల పట్ల ఉండే గౌరవం ఎప్పటికీ అలాగే ఉంటుంది" అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలామంది మొదటి తరం విద్యార్థులేనని, అలాంటి పిల్లలకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రను కూడా పోషించాలని సూచించారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక, విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.వివేకం లేని విద్య శూన్యం. మార్కుల కంటే సంస్కారం ముఖ్యమని, పెద్దలను గౌరవించడం, సత్యం కోసం నిలబడటం, నైతిక విలువలను పాటించడం వంటి విలువలను విద్యార్థులకు బోధించాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు.తన విద్యాభ్యాసంలో ఉపాధ్యాయుల పాత్రను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తనకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోధించిన టీచర్ తనకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా విద్యాబోధన చేయడంతో పాటు,ఆ సమయంలో వారు అందించిన ప్రోత్సాహం, మద్దతు తనను ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు దోహదపడిందని భావోద్వేగంతో తెలిపారు.సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, గతంలో ఉపాధ్యాయులు ఏదైనా మందలించినా అది తమ మంచికేనని విద్యార్థులు, తల్లిదండ్రులు భావించేవారని కలెక్టర్ అన్నారు. ఇంట్లో కూడా ఉపాధ్యాయులను దేవుని రూపంగా గౌరవించేవారని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. "ఇల్లు మొదటి పాఠశాల అని, ఇల్లు, పాఠశాలలోని వాతావరణమే పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది" అని తెలిపారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయుని పట్ల తనకున్న గౌరవం కారణంగా తనకు అంతగా ఇష్టం లేని సోషల్ సబ్జెక్టు తర్వాత తనకు ఇష్టమైన సబ్జెక్టుగా మారిందన్నారు.పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దే ప్రయత్నంలో ఎప్పుడూ ఆశను వదులుకోకూడదని, ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడూ ఉత్తముడేనని, అయితే ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన వారికి లభించిన గౌరవం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. కోవిడ్ అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగినప్పటికీ, 90 కి పైగా ప్రైవేట్ పాఠశాలలు ముందుకు వచ్చి బెస్ట్ అవైలబుల్ స్కూల్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు సహకరించాయని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. ఎఫ్ఆర్ఎస్ అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, పదవ తరగతి ఫలితాలు కూడా మెరుగ్గా వచ్చాయని తెలిపారు. విద్యా ప్రమాణాల్లో జిల్లా మంచి పనితీరు కనబరుస్తోందని, ఈ ఏడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ జిల్లాలోని 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్,మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ జన్మదిన వేడుకలు

- * శాంతి నిలయంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన నాయకులు
- * ప్రజా సేవకుడు మాజీ జెడ్పీటిసి బానోతు కొండ
- * బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు



**బోనకల్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):** మాజీ జెడ్పీటీసీ, ప్రజా సేవకులు బానోత్ కొండా జన్మదిన వేడుకలను బోనకల్ మండల కేంద్రంలోని శాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కొండాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతి నిలయంలోని చిన్నారులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. ప్రజా సేవకుడు బానోతు కొండ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, కొండా రాజకీయ పదవులను ప్రజా సేవకు ఒక వేదికగా మాత్రమే భావిస్తూ, తనకు సాధ్యమైనంత మేరకు పేదలు, నిరుపేదలు, పిల్లలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. జన్మదిన వేడుకలను కూడా ఆర్భాటాలకు దూరంగా ఉన్న కొండ శ్రేయోభిలాషులు మానవత్వాన్ని చాటేలా చిన్నారులతో కలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రజల కష్టాల్లో భాగస్వామిగా నిలిచి, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కొండాకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. "పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనే తపన, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే మానవత్వం బానోత్ కొండా ప్రత్యేకత" అని సుధాకర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, తెల్లూరి రమేష్, చిట్టూరి ప్రసాద్, షేక్ మీరా సాహెబ్, మరిధు శేషు, జరుపుల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ మల్లెల వేలాద్రి, గంగుల పుల్లయ్య, సాయి ఆదిత్య, సిద్దు, భూక్యా శీను, రాజగోపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహానికి ఆదర్శంగా గోపి–మంజుల దంపతులు



**బోనకల్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):** సామాజిక సమానత్వం, సామరస్యానికి ప్రతీకగా నిలిచే కులాంతర వివాహాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన తొండపు వెంకటేశ్వర్లు–అరుణ దంపతుల ఏకైక కుమారుడు తొండపు గోపి మహబూబాబాద్ జిల్లా మర్రిపెడ మండలం సోమల తండాకు చెందిన దేవసౌత్ శంకర్–శారద దంపతుల కుమార్తె మంజుల వివాహం శనివారం గార్లపాడులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా జరిగింది. వివాహ వేడుకకు ఇరు కుటుంబాలకు చెందిన బంధుమిత్రులు, గ్రామ పెద్దలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక ఐక్యతను పెంపొందించే ఇటువంటి అంతర్‌కుల వివాహాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంతర్‌కుల వివాహాలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రత్యేక పథకాల కింద గోపి–మంజుల దంపతులకు అర్హత మేరకు ప్రభుత్వ ప్రోత్సాహక నగదు సహాయం, రుణ సదుపాయాలు, ఇతర సంక్షేమ పథకాల లబ్ధి కల్పించాలని కోరారు. ఇటువంటి వివాహాలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే మరింత మంది యువత సామాజిక సమానత్వ దిశగా ముందుకు వస్తారని అభిప్రాయపడ్డారు. వివాహం అనంతరం నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన కుటుంబ సభ్యులు, వారి దాంపత్య జీవితం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రఘునాధపాలెం: ప్రజా జ్యోతి** రఘునాధపాలెం మండలం వేపకుంట్ల



గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీమతి ఉపాధ్యాయురాలు నల్ల బోతుల రమాదేవి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికి సన్మానించడంజరిగింది. అలాగే రఘునా పాలెం ఎంపీడీవో ఆఫీస్ లో మండల విద్యాశాఖ అధికారి శ్రీ రాములు ఆఫీసులో ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందిసెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా "నేటి బాలలే రేపటి పౌరులుగా "అజ్ఞానాన్ని తొలగించి విద్యను బోధించే వాళ్లే గురువులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తిరుత్తణి లో 1888నా సంవత్సరంలో సెప్టెంబర్ ఐదున జన్మించారు సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతి పదవి ఎన్నికయ్యారు విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గాయత్రి, రమేష్, మల్లికార్జున రావు, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా కక్షిదారులకు అవగాహన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని అడిషనల్ డీసీపీ రామానుజం అధికారులను ఆదేశించారు.కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, టెక్నికల్ టీమ్ తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులను గుర్తించాలని సూచించారు.సంబంధిత కక్షిదారులను సంప్రదించి, జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. కేసుల పరిష్కారంలో పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కక్షిదారుల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నచిన్న వివాదాలు, రాజీ పడదగిన కేసులు సత్వరమే పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం,ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం అందుతుందని అడిషనల్ డీసీపీ పేర్కొన్నారు.లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# భయం వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలి

- ఆంగ్లం మాట్లాడడం రోజువారీ దినచర్య కావాలి.
- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేక మోటివేషనల్ సెషన్



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి** విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మ విశ్వాసంతో ఆంగ్లాన్ని మాట్లాడాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ రుద్ర అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌పై ప్రత్యేక మోటివేషనల్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఇంగ్లీష్‌పై ఉన్న భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీష్‌లో మంచి మార్కులు సాధిస్తున్నప్పటికీ, మాట్లాడే సమయంలో సంకోచం, భయం ఉండటం సహజమని రుద్ర వివరించారు. అయితే ప్రతిరోజూ కొద్దిసేపు ఇంగ్లీష్ మాట్లాడే అలవాటు చేసుకుంటే క్రమంగా భయం తొలగిపోయి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. రోజూ వారి దినచర్యలు ఎలాగో ఆంగ్లం మాట్లాడడం అలాగే అలవాటు చేసుకోవాలి అన్నారు. పళ్లు తోముకోవడం మనకు ఒక అలవాటుగా మారినట్లే, ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్ మాట్లాడటం కూడా ఒక అలవాటుగా మార్చుకోవాలి. ఒక రోజు, రెండు రోజులు కాదు ప్రతి రోజూ నిరంతరం సాధన చేస్తే ఇంగ్లీష్ మాట్లాడటం కూడా మన రోజువారీ జీవితంలో సహజమైన భాగంగా మారుతుంది అని రుద్ర విద్యార్థులకు సూచించారు. పాఠ్యపుస్తకాల్లోని ఇంగ్లీష్‌తో పాటు రోజువారీ జీవితంలో ఉపయోగించే సులభమైన పదాలు, వాక్యాలను మాట్లాడటంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో, పాఠశాలలో, స్నేహితులతో రోజుకు కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ సులభమైన ఇంగ్లీష్ వాక్యాలు, రోజువారీ సంభాషణలను ప్రాక్టీస్ చేయించారు. తప్పులు చేయడం నేర్చుకునే ప్రక్రియలో భాగమేనని, తప్పులకు భయపడకుండా నిరంతరం ప్రయత్నించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా రుద్ర విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడేలా ఒక చిన్న ప్రతిజ్ఞ చేయించారు. "ఇక నుంచి ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను. తప్పులు వచ్చినా భయపడకుండా మాట్లాడుతాను. ప్రతి రోజూ సాధన చేస్తూ నా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటాను" అని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పలు ప్రశ్నలు అడిగి సెషన్‌ను ఆసక్తిగా కొనసాగించారు. రోజువారీ సాధనతో ఇంగ్లీష్ మాట్లాడటంలో మంచి మార్పు తీసుకురావచ్చనే నమ్మకాన్ని విద్యార్థుల్లో కల్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఇంగ్లీష్ మాట్లాడాలనే ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచింది.. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-3 ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రీజినల్ ప్రెసిడెంట్ మహమ్మద్ నవాబ్ పాషా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాముగూడ, నేషనల్ సెక్రటరీ మారోజు రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కేవీ కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిన రుద్రను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, లు హాజరై ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాధాకృష్ణన్ 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన విశిష్ట పండితులలో ఒకరని, భారతీయ విద్యావేత్త, తత్వవేత్త రాజనీతిజ్ఞుడు. 1952 నుండి 1962 వరకు భారత ఉప రాష్ట్రపతిగా భారత రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెనుగొండ ఉపేందర్, కర్నాటి అశ్వినీ కుమార్, రావెళ్ల అనంతరామయ్య, చల్లగుండ్ల రమేష్, భద్రం గౌడ్, చింతనిపు నాగేశ్వరరావు, తాళ్లూరి నారాయణ, మల్లంపాటి లహరిన్, zఆర్ ప్రసాద్, బానోత్ శ్రీను, నరసింహారావు, శివ, తదితరులు ఉన్నారు.

## సోసైటీలకు నామినేటేడ్ పద్ధతి వద్దు... ఎన్నికలు నిర్వహించాలి.

- "జిల్లా కలెక్టర్ కు చైర్మన్లు వినతి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:** సోసైటీలను నామినేటేడ్ పద్ధతి కాకుండా...ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాల చైర్మన్ లు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ను అందించారు. శనివారం ఖమ్మంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. పీఏసీఎస్ లను నామినేటేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. సహకార చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నామినేటేడ్ పద్ధతి. ప్రక్రియ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సీఎం. వ్యవసాయ శాఖ మంత్రి కి దృష్టికి తీసుకెళ్లి సహాకార వ్యవస్థ ను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ సొసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, తీగ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖచే ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూముల్లో వ్యవసాయ కనెక్షన్లు బోర్లు వేసే వేసేందుకు అనుమతులు పొందండి

- ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు,

**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం లోని ఐటీడీఏ పరిధి గ్రామాలలో అటవీ శాఖచే ఆర్వోఎఫ్ఆర్ భూమి పట్టా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వుకోవడానికి అనుమతులు మంజూరు హక్కులు పొందిన గిరిజన రైతులు తమ భూములలో కరెంట్ సౌకర్యం కొరకు, వ్యవసాయ బోర్లు వేయి సందర్భాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే అట్టి సమస్యల పరిష్కారం కొరకు ఐటీడీఏ పీవో తేదీ 10-09-2026 గురువారం రోజున ఉదయం 10 గంటలకు రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మీ సమస్యల పరిష్కార నిమిత్తం అందుబాటులో ఉండగలరు కావున ఇట్టి అవకాశాన్ని గిరిజన రైతులు మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అశోక్ కుమార్ కోరారు.

## గురువులకు ఘన సత్కారం.. హాస్నాబాద్ గ్రామం లో టీచర్స్ డే సందడి

- ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం: సర్పంచ్ కొవ్వూరి పద్మ
- విద్యార్థుల భవిష్యత్తుకు గురువులే మార్గదర్శకులు: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి



**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి సెప్టెంబర్ 05:** మండలంలోని హాస్నబాద్ గ్రామంలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొవ్వూరి పద్మ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సుక్య, వెంకన్న, ఎంపీ ఓ ఎస్.కె మీరా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మద, అంగన్వాడీ టీచర్లు సునీత, ఉపేంద్ర, వార్డు సభ్యులు పల్లి గోపి, తండా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

- * 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- * విద్యార్థుల పట్ల మంచిగా శ్రద్ధ చూపి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలి
- * మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య



**బోనకల్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో రైతు వేదిక నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య, మండల విద్యాశాఖ తరపున పాఠశాలలో వివిధ అంశాలలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్, అత్యధిక ఎన్రోల్మెంట్ , ఎస్ఎస్సి ఫలితాలు, వివిధ అంశాలలో ప్రత్యేక చొరవ చూపి ముందున్నటువంటి మొత్తం మండలంలోని 22 మంది పాఠశాల ఉపాధ్యాయులను శనివారం బోనకల్ రైతే వేదిక నందు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి విద్యాబోధన అందించిన మండలంలోని 22 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం జరిగిందన్నారు. ముందు ముందు విద్యార్థుల పట్ల ఇలాగే శ్రద్ధ చూపి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఎంఈఓ దామాల పుల్లయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.